ప్రారంభమైన లింగమంతుల జాతర

- మాజీ ఎమ్మెల్యే ఇంటి నుంచి దేవరపెట్టెను ఊరేగింపుగా గుట్టమీదకు చేర్చిన భక్తులు
- జాతరకు ఎమ్మెల్యే పద్మావతిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



దేవరపెట్టెను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు



మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇంటి నుంచి దేవరపెట్టెను తీసుకువస్తున్న సభ్యులు

కోదాడ : పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల లింగమంతులస్వామి జాతర ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇంటి వద్ద ఉన్న దేవరపెట్టను ఉదయం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యాదవ సంఘం ప్రతినిధులు ఊరేగింపుగా ప్రత్యేక వాహనంలో గుట్టమీదకు చేర్చారు. సాయంత్రం పట్టణంలోని పెద్దగొల్ల ఇంటినుంచి గంపలు, బోనాలను గుట్టమీదకు చేర్చారు. సోమవారం అసలైన జాతర ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా పలువురు భక్తులు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరపెట్టె ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆహ్వానించిన కమిటీ సభ్యులు..

లింగమంతులస్వామి జాతరకు రావాలని ఆదివారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఆమె సోమవారం జాతరలో పాల్గొననున్నట్లు వారికి తెలిపారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పిన్న బోయిన శ్రీనివాస్‌యాదవ్, ఈదుల కృష్ణయ్యయాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, చిమట శ్రీనివాస్, ఒబ్బెనబోయిన రాముడు, ముడెం సైదిబాబు, గుడుగుంట్ల గురుమూర్తి, గంధం ఉపేందర్, మాదాల ఉపేందర్, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం



సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని అమరవరంలో జరుగుతున్న శ్రీగంగా సమేత లింగమంతులస్వామి గట్టు జాతరను పురస్కరించుకుని స్థానిక శ్రీఅమరలింగేశ్వర నాట్యకళా మండలి ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర పౌరాణిక పద్య నాటకం ప్రేక్షకులను అలరించింది. దాతల సహకారంతో ప్రదర్శించిన ఈ నాటకాన్ని కళా నాట్యమండలి అధ్యక్షుడు కట్టా రామిరెడ్డి ప్రారంభించారు. ఈ నాటకంలో హరిశ్చంద్రుడు, నక్షత్రకుడు, విశ్వామిత్రుడు, వీరభాహుడు, సత్యకీర్తి, కాలకౌశికుడు, కేశవుడు, మాదాసుఅబ్బి, చంద్రమతి, కలహకంటి, మాతంగకన్య, లోహితాస్యుడు పాత్రలతో కళాకారులు మైమరపింపజేశారు. ప్రముఖ హార్మోనిస్టు పి.వినాయకరాజు దర్శకత్వం వహించగా కళాకారులు ఉప్పేల లింగారెడ్డి, షేక్ సైదులు, షేక్ ఖాశీం, కఠుల నాగేందర్‌రెడ్డి, బత్తిని ధర్మయ్యగౌడ్, ఉప్పు క్రిష్టారావు, మాజీ సర్పంచ్ కోలపూడి జోజి, సింగతల సైదిరెడ్డి, కోటేష్, వెంకటేశ్వర్లు, కొమరయ్య, పాండురంగాచారి, వీరమణి, అశ్విని తదితరులు పాల్గొన్నారు. కాగా పల్నాడు జిల్లా దాచేపల్లివారి కళావేదిక ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన బడేసాబ్ డ్రస్, మేకప్‌లు అందజేశారు.

విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఫిబ్రవరి 20న నిర్వహించే చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. విద్యుత్ ఆర్టిజన్లను తెలంగాణ విద్యుత్ సంస్థలోకి కన్వెర్షన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటనారాయణ, సీహెచ్ నాగేశ్వరరావు, కె.నగలుడు, సత్యబాబు, వెంకటనరసింహ చార్యులు, శ్రీనివాసరావు, రామచంద్రు, షణ్ముఖచారి, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, కృష్టారెడ్డి, వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి



చిలుకూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ పూల రవీందర్, ఉపాధ్యాయులు



హుజూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

చిలుకూరు : ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేస్తానని నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి, సురగాని లింగయ్యగౌడ్, సంఘం నాయకులు ఖన్నంసాహెబ్, కొండా వీరబాబు, కొండా రామాంజనేయులు, కేవీ సత్యనారాయణ, ఆరె.శ్రీనివాస్‌రావు, కస్తూరి అప్పారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రూప్లా నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకే పోటీ

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకే పోటీ చేస్తున్నానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. 30ఏళ్లుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక సమస్యలను ప్రభుత్వం వద్ద ప్రస్తావించి సాధించానన్నారు. తెలంగాణ ఉద్యమకాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా వ్యవహరించి సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి సీఎంను ఒప్పించి ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించానని గుర్తుచేశారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన పీఆర్‌సీ ఇప్పించడంలో కీలక భూమిక పోషించానని పేర్కొన్నారు. బహుజన ఉపాధ్యాయులు, బలపరిచిన సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎస్టీయూ నాయకులు బి.వెంకటేశ్వర్లు, కెవీ.సత్యనారాయణ, ఎ.వెంకటేశ్వర్లు, మాభాష, పరమేష్, వేణు, ఆర్.శ్రీనివాసరావు, శాంసన్, గోవిందయ్య, బి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, అంజయ్య, రాంబాబు, శ్రీనివాస్, నరసింహారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టుకు ఈటల రాజేందర్ రాక

సూర్యాపేట టౌన్ : తెలంగాణలోనే రెండో అతిపెద్ద పండుగగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం హాజరవుతున్నట్లు ఓయూ జేఏసీ నేత జటంగి సురేష్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లింగమంతుల స్వామిని దర్శనం చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈటల అభిమానులు, బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎద్దుల పందేలు ప్రారంభం

కోదాడరూరల్ : మండల పరిధిలోని నల్లబండగూడెంలో జరుగుతున్న చిన్నగట్టు జాతర సందర్భంగా నిర్వహిస్తున్న పాలపండ్ల ఎద్దుల పందేలను ఆదివారం టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో ఎద్దుల పందేలను ప్రారంభించడం సంతోషకరమన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా జాతరను విజయవంతం చేసేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యరమల బెంజిమెన్, క్రాంతికుమార్, మాగంటి ముత్తయ్య, శరభేశ్వరరావు, రంగారావు, ప్రతాప్, కనగాల నాగేశ్వరరావు, కునుగుంట్ల రవికుమార్, బ్రహ్మయ్య ఉన్నారు.

మిర్చికి మద్దతు ధర ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మట్టిపెల్లి సైదులు

మోతె : మిర్చికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.25 ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తుమ్మలపల్లిలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు పండించి మిర్చి పంటకు ధర దారుణంగా పడిపోతుందన్నారు. క్వింటాకు రూ.25వేలు ఉండాల్సింది పోయి రూ.12వేలకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గుంటగాని ఏసు, నాయకులు ఎలిగే నాగిరెడ్డి, చారి, వెంకన్న, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కబడ్డీ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

హుజూర్‌నగర్ : పట్టణంలో కబడ్డీ అసోసియేషన్ అడహాక్ జిల్లా కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి సాముల రామిరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా అల్లం ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నామా నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్లుగా శెట్టి రామచంద్రరావు, రామకోటి, పి.కోటయ్య, కె.లింగయ్య, ఇంద్రారెడ్డి, ట్రెజరర్‌గా ఎం.సైదులు, జాయింట్ సెక్రటరీలుగా ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, టి.రమేష్‌బాబు, డి.రాజు, సీహెచ్.మణికుమార్, కె.ప్రదీప్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో కబడ్డీ జిల్లా క్రీడాకారులను దేశంలో ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. కమిటీ సభ్యులు మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులు వేనేపల్లి శ్రీనివాసరావు, మంగయ్య, శంభులింగం, వెంకటరెడ్డి, న్యాయవాదులు బాలకృష్ణ, ఎస్ఎస్ రావు, వివిధ మండలాల అడహాక్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నేరేడుచర్ల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



హుజూర్‌నగర్‌రూరల్ : అమరవరంలో..

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని క్రాంతి హైస్కూల్‌లో 2005–2006సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 19ఏళ్ల తరువాత ఒకే వేదికపైకి వచ్చిన పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు పరిచయం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, స్పందన, కార్తీక్, బాలాజీ, శ్రవణ్, తిక్కల శ్రీకాంత్, రవి, మస్తాన్, అమర్, సతీష్ తదితరులున్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని అమరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996–97సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆడిపాడారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రాజు, సైదులు, లక్ష్మీకాంత్, బ్రహ్మారెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



మోతె : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోతె : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000–2001విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 24సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మించారు.

కనుల పండువగా పవళింపు సేవ



పవళింపు సేవలో పాల్గొన్న కళాకారులు



కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి పవళింపు సేవను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళా భక్తులు సమకూర్చిన పూలు, పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం సీతారామ చంద్ర స్వామివారిని ఊయలపై వేంచేసి పూజలు, పవళింపు సేవ నయనానందకరంగా నిర్వహించారు. సప్తస్వర, శ్రీనివాస భజన మండలి కళాకారులు పాడిన సంప్రదాయ కీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ ఈఓ, అర్చకులు, భక్తులు, కళాకారులు పాల్గొన్నారు.

చికెన్ దుకాణాలు వెలవెల.. మటన్ దుకాణాలు కళకళ



హుజూర్‌నగర్‌లో చికెన్ కొనుగోలు చేసేవారు లేక బోసిపోయిన దుకాణాలు



హుజూర్‌నగర్‌లో జనాలతో కిటకిటలాడుతున్న చేపలు, మటన్ దుకాణాలు

హుజూర్‌నగర్ : కోళ్లకు బర్డ్‌ఫ్లూ వైరస్ సోకుందని ప్రచారం చికెన్ వ్యాపారులను తలకిందులు చేస్తుంది. బర్డ్‌ఫ్లూ దెబ్బకు పట్టణంలో చికెన్ కొనేవారు లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. ఈ నేపథ్యంలో చేపలు, మటన్‌ను గిరాకీ పెరిగింది. పట్టణంలో కొనుగోలుదారులతో ఆ దుకాణాలు కళకళలాడుతున్నాయి. నిన్న, మొన్నటి వరకు జనంతో రద్దీగా కనిపించిన చికెన్ దుకాణాలు ప్రస్తుతం బోసిపోయి కనిపిస్తున్నాయి.

సంతలో మౌలిక వసతుల కల్పనకు కృషి



సంతలో రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ తిరుపతమ్మ

కోదాడ : కోదాడ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్న సంతలో రైతులకు, వ్యాపారులకు తగిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహిస్తున్న పశువుల సంతను ఆమె పరిశీలించి రైతులు, వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరు వ్యాపారులు సంత గేటు వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, బయట పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ఆమెకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆమె వెంట మార్కెట్ కార్యదర్శి రాహూల్, రైతులు తదితరులు ఉన్నారు.

యాదవులకు భేరీలు అందజేత

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ యాదవ కులస్తులకు మాజీ మంత్రి, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ సభ్యుడు, లయన్స్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావుల ఆధ్వర్యంలో ఆదివారం భేరీలు, గజ్జెల లాగులు, కాలు గజ్జెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు సద్దల నగేష్, కొండేటి భిక్షంరెడ్డి, మల్లేపల్లి వెంకటేశ్వర్లు, గద్దల నాగరాజు, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, సింగం వెంకన్న, వీరలింగం, శంకర్, జానయ్య, వెంకన్న, చెన్ను వెంకట్‌రెడ్డి, నవీన్, లింగరాజు, ముచ్చయ్య, మారయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా.. ప్రయాణం



జాన్‌పహాడ్ వద్ద రోడ్డుపై నిలిచిన మట్టి

- ప్రధాన రోడ్లపై మట్టి పేరుకుపోవడంతో ఎగిసిపడుతున్న దుమ్ము
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పాలకవీడు : మండల పరిధిలోని ప్రధాన రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. జాన్‌పహాడ్ గ్రామ సమీపంలోని మతంపల్లి, పాలకవీడు క్రాసింగ్ వద్ద రోడ్డుపై మట్టి మేటలు వేసి ప్రమాదకరంగా మారింది. గత వేసవిలో రోడ్డు పక్కన ఉన్న చెరువులో నుంచి వ్యాపారులు మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్లతో తరలించారు. ఆ సమయంలో వాహనాల్లోని మట్టి రోడ్డుపై పడి అలాగే నిలిచిపోయింది. రోడ్డుపై భారీ వాహనాలు వెళ్తుండడంతో మట్టి విపరీతంగా లేసి ఎగిసిపడుతుంది. దీంతో వెనుక నుంచి వచ్చే వాహనదారులకు రోడ్డు కనిపించక ప్రమాదాల భారీన పడుతున్నారు. ఈ ఒక్కచోటే కాదు మండలంలోని వివిధ గ్రామాల్లో గతంలో చెరువుల నుంచి మట్టి తోలకంతో రోడ్లపై పడి పేరుకుపోయింది. దీంతో డబుల్‌రోడ్డు కాస్త సింగిల్‌రోడ్డును తలపిస్తోంది. పలు ప్రాంతాల్లోని మూలమలుపుల్లో రోడ్డుపైకి సుమారు నాలుగడుగుల మేర ఇసుక, మట్టి నిలిచింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా రోడ్లను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు మట్టిని తొలగించాలి



రోడ్డుపై అంచుల వెంట మట్టి చేరడంతో ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే భయపడాల్సివస్తుంది. చెరువు మట్టి రోడ్డుపై తీసుకెళ్లే సమయంలో పడి అలాగే పేరుకుపోతుంది. పెద్ద వాహనాల వెనుక నుంచి వెళ్లాలంటే దుమ్ముకు కళ్లు మండుతున్నాయి. రోడ్డు కనపడక ప్రమాదాలబారిన పడుతున్నాం. అధికారులు చొరవ తీసుకుని మట్టిని తొలగించాలి.

– నరేందర్‌రెడ్డి, యల్లాపురం, పాలకవీడు

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఇంద్రారెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : యువత అన్ని క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టుకాలనీ గ్రామంలో నిర్వహించిన నెమలిపురి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ట్రోఫీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల్లో రాణించే యువతకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురవయ్య, గ్రామపెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధభేరి ధర్నాను విజయవంతం చేయాలి

కోదాడ : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వతేదీ నుంచి అమల్లోకి తీసుకురానున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ మార్చి 2న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే యుద్ధభేరి ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు ఆదివారం కోరారు. యూపీఎస్, సీపీఎస్‌లను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమించాలని ఉద్యోగులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీఎస్‌ను అమలు చేయాలన్నారు. మార్చి 2న ధర్నాకు జిల్లా నుంచి ప్రతి సీపీఎస్ ఉద్యోగి తరలిరావాలని పిలుపునిచ్చారు.

సంత్ సేవాలాల్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : మండల పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండాలో ఆదివారం శ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, శ్రీను, బద్రు, మాదర్, కోట్యా, గోపి, నాగు, బాబు, లింగా, శ్రీధర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల : మాజీ సీఎం, బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక సోమప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉదయం 12గంటల వరకు పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని, ముందుగా సోమప్ప దేవాలయంలో పూజలు చేసి అనంతరం కేసీఆర్ జన్మదిన కేక్‌ను స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కట్ చేయనున్నట్లు తెలిపారు.

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఆ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఆర్ఎంపీ సంఘం డివిజన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఫిబ్రవరి 18న హైదరాబాద్‌లో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మన్సూర్‌అలీ, షేక్ బాబు, వెంకటేశ్వర్లు, లింగయ్య, జానయ్య, రామారావు, బ్రహ్మం, మీరా, రాజు, ఏడుకొండలు, అమీనా, హనుమంతు, గురవయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో సౌరహోమం, ప్రత్యేక పూజలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్ స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్ రావు, ఇంద్రారెడ్డి, అర్చకులు భీంపాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.